Regd No. $\frac{N\text{-}47}{M\text{-}3289}$

గోలకొండ పత్రిక

సంవత్సరమునకు	౬-౦-౦
ఆరుమాసములకు	౩-౦-౦
విడిపత్రిక	౦-౧-౦

విదేశములకు

సంవత్సరమునకు	౧౪ షిల్లింగులు
ఆరుమాసములకు	౮ ,,

షరా:— ఆరుమాసముల కు తక్కువ కాలవు చందాకు పత్రిక పంపబడదు.

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

సంపుటము ౧౧	హైద్రాబాదు - దక్కన్ ౧౦ మెహరు ౧౩౪౬ ఫ. శా. శ. ౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర శ్రావణశు ౧౦ సోమవారము	సంచిక ౬౫

ఫెడరేషను కాల్చివేసెదము

"ఫెడరేషన్‌ను నిరోధించెదము, చించివేసెదము, కాల్చివేసెదము."

ఫెడరేషన్ విషయములో వైస్రాయిగారితో ఆలోచించువారు దేశద్రోహులు

కాంగ్రెసును విభజించుటకు బ్రిటిషు ప్రభుత్వమువారెత్తిన యెత్తే ఫెడరేషన్

బొంబాయి ౧౬-౮-౩౭

ఈ నగరమందలి యొక దైనిక పత్రిక [illegible] వైస్రాయి ఫెడరేషన్ విషయములో చర్చించిరని తెలిపిన విషయము [illegible] పత్యము కాదని [illegible] కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రకటించిరి.

ఇంతేగాక ఆవిషయము ప్రకటించిన పత్రిక ప్రతినిధిని చేతిలోనికి తీసికొని [illegible] "భారతీయులందరు ఫెడరేషన్ను నెదిరించవలయు"నని [illegible]

"మేము దీనిని నెదిరించెదము, మేము శిథిలపరచెదము. మేము దీనిని చించివేయుదుము; దీనిని దహించివేసెదము."

[illegible]

మహాత్ముడు, వైస్రాయి ఫెడరేషన్ విషయములో చర్చించుట సంభవమని నూహింపబడిన రహస్యమింకను అగోచరమని నుడివిరి.

ఫెడరేషన్ చర్చించువాడు దేశద్రోహి

"భారత శాసనమునందుగల ఫెడరేషన్ [illegible] విషయములో వైస్రాయితో చర్చించు ప్రతివాడు దేశద్రోహ మొనర్చినవాడనుట నిశ్చయము."

కాంగ్రెసు మంత్రులు సామ్రాజ్యపు కీలుబొమ్మలుగారు

[illegible] కాంగ్రెసు [illegible] గవర్నరులతో కలిసి కార్యములు జరపుచుండుట వలన యీ శాసనమునకు దీర్ఘకాలము ప్రసాదించగలరని పలువురు పడుచున్నారను విషయమునుగురించి కె. యఫ్. నారిమన్ గారికి సమాధానమిచ్చుచు, "ముఖ్యముగా [illegible] రాజకీయపు రోజులు. బ్రిటిషు ప్రభుత్వము కాంగ్రెసును విభజించుటకు సంకల్పించినది కాని కాంగ్రెసు శక్తివంతమై యెదుర్కొనుటకు కృషి సలుపుచున్నది. కాంగ్రెసు మంత్రులు పదవులు నంగీకరించి చేయుటకు దేశకాల పాత్రములననుసరించి స్వయముగా నిర్ణయించుకొనెదరు [illegible] వారిమాత్రము బ్రిటిషు సామ్రాజ్య హస్తములందు కీలుబొమ్మలుగా మారరనుట నిశ్చయము కాంగ్రెసు [illegible] అవసరము సఫలవంతమగుటకు [illegible] కాంగ్రెసువారలు [illegible] వీరల నివర్తించుటకు మాకు [illegible] పాయపడుట అవసరము"

వకీలు నారిమన్ తగాదా

బొంబాయి నగరమునందు జరిగిన యీవిషయముపై ఆశ్చర్యపడుచు "నేను ఆశ్యవిషనిగా నారిమన్‌గారితో విషయమంతయు సవిస్తరముగా [illegible] వారి విచారణయందు నిర్ణయింపబడిన తీర్పును అంగీకరించ వలయుననియు, అవసరమున్న వకీలును [illegible] నని తెలిపిరని నుడివిరి.

కాంగ్రెసు ఫెడరేషన్‌కు ఒప్పదు

జవహర్లాలు రాజేంద్రప్రసాదులు స్పష్టపరచుట

గాంధి వైస్రాయిల సంభాషణ రహస్యమేమి?

బొంబాయి సెంటినల్ యొక్క ప్రత్యేక విలేఖరి అపత్రికకు వ్రాయు గాంధి వైస్రాయిల సంభాషణలో ఫెడరేషను గురించియు, బ్రిటిషు సార్వభౌముని పట్టాభిషేకపు దర్బారును గురించియు చర్చ వచ్చెనని వ్రాసెను. ఢిల్లీలో బ్రిటిషు సార్వభౌముని పట్టాభిషేకపు దర్బారు [illegible] ఫెడరేషను ప్రవేశపెట్టబడునని [illegible] అఖిల [illegible] కాంగ్రెసు మంత్రులు [illegible] కాంగ్రెసు [illegible] అందులకు [illegible] పటాకారము [illegible] ఖ్య చాల లక్కవయుండునట్లు కట్టుదిట్టములు చేయబడినవనియు ఆశించుచున్నారు కొట్టి ఫెడరేషను అమలు పరచుటకు కాంగ్రెసు ఒప్పుకొనదని ఊత్తమాటయనిరి,

ఇక ఢిల్లీ దర్బారు విషయమై జవహర్లాలు గారు బొంబాయిలో పత్రికా విలేఖరులతో [illegible] కాంగ్రెసు మంత్రులు [illegible] బ్రిటిషువారు సార్వభౌముని [illegible] కాంగ్రెసు [illegible]

"మేజరు" గౌరవము గడించిన

నవాబు అజంజా బహద్దురు [illegible]

[illegible] వైస్రాయి గాంధి [illegible]

[illegible]

బ్రిటిష్ టాంకర్‌పై బాంబులు

౭ అగష్టునాడుదయము అబండరామంది లాండ్సియండ్‌కు ప్రయాణము చేయుచున్న "బ్రిటిష్ కార్పొరల్" అను బ్రిటిష్ ఓడపై మధ్యధరా సముద్రమందు ఉత్తర ఆఫ్రికాకు [illegible] ఎవరో పైనుండి ఒకగంటకాలము బాంబులు వేసిరి కాని ఎట్టినష్టము కలుగలేదు.

౭ అగష్టునాడే, బ్రిటిషు కార్పొరలుపై బాంబులుపడినచోటనే "మంగోలియా" అను ఇటలీ ఓడపై కూడ బాంబులువేయబడగా [illegible] ప్రమాదకరమైన గాయమయ్యెను, అతడు మరణించెను. [illegible] "డిజె బెలామాడ" అను ఫ్రెంచినావపై అల్జియర్సుకెదురుగా బాంబులు వేసినందుకు ఫ్రెంచిప్రభుత్వమువారు ఆగ్రహమును [illegible]

[illegible]

స్పెయిన్‌లో యుద్ధము

[illegible]

ఖాదీ నిర్బంధము

నాగపురము ౧౩-౮-౩౭.

[illegible]

శ్రీఆంజనేయ సంస్కృతాంధ్ర పాఠశాల

[illegible]

[illegible]

ఆ. భా. కాం. కార్యకారిణి సభ

వార్ధా ౧౬-౮-౩౭

జనరల్ కార్యదర్శిగారగు ఆచార్య కృపాలినిగారిట్లు తెలుపుచున్నారు:—

౧౪ తేది ఉదయము ౯-౩౦ గంటలకు కార్యకారిణి సభ సమావేశమైనది. పండిత జవాహర్లాలు నెహ్రూ, అబుల్కలాం ఆజాదు, శ్రీమతి సరోజనీదేవి, సర్దారు వల్లభాయి పటేలు సేటు జమ్నాలాలు బజాజు, ఖాన్ అబ్దుల్ గఫార్ఖాన్, నరేంద్రదేవు, శంకరరావుదేవు, ఎ పట్వర్ధన్, ఆచార్య కృపాలిని సభయందు పాల్గొనిరి. మహాత్ముడు, జయప్రకాశ నారాయణ, బి. జి. ఖేర్, శ్రీ కృష్ణసింహా, డా. ఖా. సే మొదలగు ప్రధానామాత్యులు ప్రత్యేకాహ్వానమూలమున సభకు విచ్చేసిరి. కాంగ్రెసు, [illegible] రాష్ట్రములలో అవలంబించు పద్ధతుల గురించి చర్చలు జరిగినవి.

మధ్యాహ్నము డా. గోపీచందు భార్గవ, [illegible] రాష్ట్రముల సంబంధముల [illegible] సభయందు పాల్గొనిరి. [illegible]

బడోదా పట్టణములో దొంగనాణెముల కార్ఖానా

[illegible]

విద్యార్థుల ఊరేగింపు

రాజకీయ నిర్బంధితుల విడుదలనుకోరుట

[illegible]

నరేంద్రమండలి స్థాయిసంఘము

౨౬ వ అగష్టునాడు సమావేశమగును

సిమ్లా ౧౪ అగష్టు ౩౭

[illegible]

గృహలక్ష్మి

[illegible]

గవర్నరుకు ఖాదీ పారితోషికము

నాగపురము ౧౩-౮-౩౭.

[illegible]

అసెంబ్లీసభ్యుల డబ్బాత్ర ముకాదా ఇది!

[illegible]

[illegible]

సైకిలు ప్రమాదము

[illegible]

[illegible]

హైందవ ధర్మపాలీలు

తానాజీ మాలుసురే

సు. ప్రతాపరెడ్డిగారు

వీరమాత జిజాబాయి ఒకనాడు దంతపు దువ్వెనతో తల దువ్వుకొనుచు తన ప్రతాపగడ్ కోటపైనుండి తూర్పుదిక్కు చూడగా మధ్యాహ్న దివమార్తాండుని కిరణప్రసారముచే నిగనిగమని తెల్లని మేడలతో కోడిగ్రుడ్డువలె ప్రకాశించు సింహగడ్ కోట దూరమందు కనుపించెను. ఆదిక్కు అట్లే చూచుచు దీర్ఘాలోచనమునందే విషాదములోబడి నిన్న మొన్నటివరకు మా వశముండి నేడు మానవద్వేషియగు ఔరంగజేబు వశమయ్యెగా అని క్రమముగా క్రోధావేశముపొంది వెంటనే రాయగడ్ లోనున్న తనకుమారుని-ఛత్రపతి శివాజీమహారాజును-తక్షణమే రమ్మన్నానని — భోజనము చేయుచుండినను మానుకొని పయనమైనను కడుసుకొనక, రావలసినదిగా వార్త వినిపించుము పొమ్ము అని యాజ్ఞాపించెను. మాతృవాక్య పరిపాలకుడగు శివాజీ అన్నిపనులను వదలుకొని వార్తవచ్చిన వెంటనే పయనమై తనతల్లి కాళ్లపై తలవాల్చెను. జిజాబాయి కొడుకును సర్వదిగ్విజేత పుత్రుడవని దీవించి తనతో పాచికలాడుమని నిర్బంధించెను. శివాజీ నిరాకరించెను. జిజాబాయి స్వభావముచే పట్టినపట్టు వదలనట్టిది. ఒప్పుకొనక తప్పదయ్యెను. శివాజీ ఓడిపోయెను. "అమ్మా పందెము నీకేకావలెను నీ యిష్టమున్న కోటను తీసికొనుము"

"నాకు సింహగడ్ కోటయే కావలెను. దానిని నావశముచేయుము." అని తల్లికోరెను.

"అదిప్పుడు నాతో కానిపని"

"అయితే నేను పిరికివాని తల్లిననియా నీ యభిప్రాయము"

"అదికాదు ఆకోట అత్యంత దుర్భేద్యమైనది. ఎన్నిసేల సైన్యములతో ముట్టడివేసినను అది వశముకాకున్నది.

"అయితే ఏమాయె, నాకాకోటయే కావలెను. నీకేమన్న యెవ్వరో పిరికిమందు పోసి నట్లున్నది"

"ఆకోటను రక్షించువాడు ఉదయభానుడను మహాయోధుడు రాజపుత్ర పఠాను అరబ్బువీరులు ఆకోటను ఏమరక కావలి కాయుచున్నారు అయినను కొంతకాల మాగుడు చుట్టుపట్టుల కోటలను క్రమముగా సాధించుచున్నాముకదా. అదియు సాధించితీరుదును

"ఎన్నడో సాధించుట నాకు సరిపడదు నాకిప్పుడే సాధించి యీయవలెను.

శివాజీ దీర్ఘాలోచనా నిమగ్నుడై ఎట్లకేలకు తల్లికి మాటయిచ్చి ఆమెను తనవెంట రాయగడ్ కోటకు పిలుచుకొని పోయెను.

ఈ సాహసకార్యమును ఎవరు నిర్వహింతురో కదా అని శివాజీ ఆలోచించుచుండగా ఉత్సాహశాలియు మహాశూరుడును తన సేనానాయకులలో ఒకడగు తానాజీ జ్ఞాపకమువచ్చెను. తక్షణమే రమ్మని అతనికి జాబువ్రాసెను. తానాజీ తన కుమారుడగు "రాయబా"కు వివాహము నిశ్చయించి పెండ్లి ఏర్పాట్లు సందడిలో మగ్నుడైయుండెను. ఛత్రపతి పంపిన జాబు చూచినవెంటనే పెండ్లికార్యములన్నియు ఆపి జాలుకత్తి తీసికొని తన పినతండ్రియగు శేలారుతోను, తమ్ముడగు సూర్యాజీతోను ౧౦౦౦ మంది మావళీలతోను తన యేలిక సేవలో వచ్చి చేరెను. తాను శివాజీకన్న వృద్ధుడగుటచేతను చనువు కలవాడగుటచేతను "ఏమయ్యా! కొడుకు పెండ్లికూడ చేయనియ్యవు ఇంతతొందరపని యేమివచ్చి నెత్తినపడినది?" అని ముందలించెను. "నాకేమి తెలియునోయ్ మన అమ్మగారిని విచారించుము" అని శివాజీ జవాబుచెప్పెను. జిజాబాయి సమయస్ఫూర్తి కలిగినట్టిది. తానాజీ ఆమె కాళ్లపై తన రుమాలనుబెట్టి "తల్లీ! నీకేమి కావలెనో సెలవిమ్ము సాధించి తెచ్చియిత్తును" అని పలుకగానే "నాయనా! నీవంత వాడవని తెలిసికదా పిలిపించితిని నీవు మహావీరుడవు. శివాజీ తర్వాత నీవే నాకు పుత్రసమానుడవు నీవు సాధించని కార్యముండునా?" అని పలుకుచు, జ్యోతిని వెలిగించి అతని మొగముపై మూడుమారులుత్రిప్పి "చిరంజీవుడవుకమ్ము" అని కడతలపై త్రిప్పివిరిచి "బిడ్డా! నాకు సింహగడ్ కోటను వెంటనే వశపరచియియ్యవా? ఇదే నేను కోరిన చిన్నకోరిక" అని తిన్నగా తెలిపెను.

శూరాగ్రేసరుడగు తానాజీ జంకకొంత సేపు ఆలోచనచేసుక "అదెంతపని ఇప్పుడే ఒయలుదేరుదును కోటపై రేపటివరకు మనజెండా ఎగురవేయుదును. జయసూచకముగా అయిదుతోపులు కాల్పింతును మీకేమియు సందేహమువలదు" అని పలికి శేలార్, సూర్యాజీలతోను తన ౧౦౦౦ మంది మావళీలతోను తానాజీమాల్ సురే సింహగడ్ కు ప్రయాణమయ్యెను. కోటకొకటి రెండు క్రోసుల దూరముననే అడవులలో తన సేనను దాచియుంచి తానొక్కడే కోటను సమీపించెను. కోటకు ఒక మైలుదూరములో అడవిజాతివారగు "కోలీ"లు అతనిని పట్టుకొనిరి. "ఓయీ! నేను సతారాగ్రామము పటేలను. మా ఊరికి రాత్రివేళ పెద్దపులి తిరుగుటచే యిటు పారివచ్చితిని" అని వారికి నచ్చచెప్పి చెలిమిచేసుకొని వారికి తమలపాకులు, వక్కలు, వల్లనుండి పంచిపెట్టెను. కోలీలు సంతోషపడిరి. అటుపై వారికి ధనము, బంగారు బహుమతిగానిచ్చెను. వారు పూర్తిగా వశవర్తులైరి. అప్పుడు యథార్థమంతయు వారికి చెప్పి తనకు కోట మర్మమంతయు చెప్పిన కోట సాధించినతర్వాత వారందరికిని మంచి మంచి ఇనాములు శివాజీ మహారాజుచే నిప్పింతునని చెను. కోలీలిట్లు చెప్పిరి

"కోటను ఉదయభానుడు ౧౨౦౦ రాజపుత్రులతోను, పఠానులతోను, అరబ్బులతోను కాపాడుచున్నాడు. ఉదయభానుడు మహాబలాఢ్యుడు. వాడు తిండిలో బకాసురుడే. పూటపూటకు వానికొక్కనికే ఒక మేకపోతు కావలెను. వానికి ౧౮ మంది భార్యలు, ౧౨ మంది కొడుకులు, వాని సేనాని సిద్దీహిలాల్, వాడు హిడింబునికి అన్ననో, తమ్ముడో అయినట్టివాడు. సిద్దీహిలాలునకు ౯ మంది పెండ్లాలు. కోటలో చంద్రావళి అను మనుష్యభక్షక ఏనుగున్నది. కోట నలుదిక్కుల రాత్రింబగళ్లు కావలి కాయుదురు. ఏదిక్కు చూచినను ఎక్కుటకు వీలులేదు. కాని తూర్పుదిక్కున నుండు కల్యాణీద్వార సమీపమునందలి డోంగ్రీ గుట్టవద్ద ఎక్కైనమీరు సాహసించిన సాహసింపవచ్చును" తానాజీ నడిరేయి మీరినతర్వాత మెల్లగా తనకావుండి సేనతో కదలి కల్యాణీ ద్వారమువద్దకేగి అచ్చట తన తమ్ముడగు సూర్యాజీని సైన్యముతోనుంచి నూరు మంది సాహసికులను మాత్రమే తీసికొని డోంగ్రీ గుట్టదిక్కు నడిచెను. తనవెంట శివాజీ పెంచినట్టి "యశ్వంత్" అను ఉడుమును తీసికొని వెళ్లియుండెను. ఈ యశ్వంత్ ఇదివరకే ౨౭ కోటల నెగ్గుటకై శివాజీకి గొప్పసేవ చేసియుండెను. తానాజీ యశ్వంతు నెత్తిపై కుంకుమబొట్టుపెట్టి కొబ్బరికాయకొట్టి పూజించెను. తర్వాత దాని నడుమునకు త్రాడుకట్టి కోటపై విడిచెను. ఉడుములకు తేనె అనిన అమృతప్రాయము. దాని వాసన తగిలిన అదిదొరకువరకు పర్వతములుగాని మహావృక్షములుగాని ఎగబ్రాకుచుండును. యశ్వంతు తేనెవాసనచే నేరుగా మూటిగా ప్రాకుచు ప్రాకుచు కోటపైకిపోయెను. తానాజీ మొట్టమొదట తనఖడ్గమును పండ్లతో బిగబట్టి త్రాడుపట్టుకొని పైకెగబ్రాకెను. తర్వాత అతని పినతండ్రియగు శేలారు ఎక్కెను. తర్వాత ఒకరివెంట ఒకరు ఎక్కిరి. అంతలో యశ్వంతు నడుమున కట్టినత్రాడు తెగిపోయెను. కోటపైన ౫౦ మందియే యుండిపోయిరి. శేలారు భయగ్రస్తుడై దుముకబోయెను. తానాజీ తనఖడ్గమును ఝళిపించి కంఠమును నరుకుదునని భయపెట్టి ఆ ౫౦ మందితోనే కోటలో ప్రవేశించెను.

నిబిడాంధకారము. సిపాయిలు గాఢనిద్రలో నుండిరి. తానాజీ వారిని చప్పుడు కద్దుచేయక దీర్ఘనిద్రలో ముంచి మొదటి ద్వారమువద్ది సిపాయిలను జంపి కల్యాణీ ద్వారముదిక్కు నడిచెను. ఇంతలో కోటయందు కోలాహలమయ్యెను. సిపాయిల నందరిని జాగ్రత్తుల చేయుటకై నగారా దబదబ మ్రోయింపబడెను. సింహగడీవారు శత్రువులెట్లువచ్చిరో యెందరు వచ్చిరో ఏమూలలో ఏమైనదో అని భయగ్రస్తులై తమ ఏనుగును మొదట శత్రువులపై విడిచిరి. అది తానాజీయుండు తావునకువచ్చి తొండముతో తానాజీ భటులను విసరికొట్టబట్టెను. తానాజీ ఒకటే దెబ్బతో దాని తొండమును నరికి దానిపై కెగిరి మస్తకముపై ఖడ్గప్రహారములు చేయుచు చంపివేసెను. సిద్దీహిలాలున కీసంగతి తెలిసి తన ౯ గురు భార్యలను చంపి ఖడ్గహస్తుడై తానాజీపై బడెను. శత్రువులు కొలదిమందియేయని గ్రహించి హిలాలిట్లుపలికెను "ఆరే! వ్యర్థముగా ఎందుకు చావవచ్చితివి, పూరిగరచి చెప్పులు నెత్తినబెట్టుకొని క్షమాపణగోరుకొనుము లేకున్న నీపెద్దల నీకిప్పుడే చూపింతును" తానాజీ ప్రత్యుత్తరము కరవాలముచేతనే యిచ్చెను. సిద్దీ తలపై బలముకొలది దెబ్బకొట్టగా తలనుండి కంఠమువరకు రెండుపాయలుగా చీలి వాడు క్రిందబడి చచ్చెను.

తానాజీభటులు కొందరు ఈ కోలాహలములో కల్యాణీ ద్వారమువద్దికి పోయి ద్వారపాలకులతో పోరి వారినిజంపి ద్వారము తెరచిరి. సూర్యాజీ తనసైన్యముతో భీకరధ్వానం చేయుచు లోపలికిపడ దుమికెను. పారావతుచే తనభార్యలతో లీలావిలాసమునందు ప్రొద్దుపుచ్చుచున్న ఉదయభానునికే దుర్వార్త అన్నియు తెలిసెను. తన కుమారులను యుద్ధము చేయబంపెను. వారుమడిసిపోయిరి. తుదకు తనభార్యలనందరను తనకత్తికి బలినిచ్చి స్వయముగా యుద్ధరంగములో జొరబడెను.

ఉదయభానుడు భయంకర స్వరూపుడు నల్లనివాడును మహా కర్కశకాయుడును నై యుండెను. తానాజీకూడ తక్కువవాడుకాడు. ఇంచుమించు ౫౦ సంవత్సరములవాడు తానాజీ, అజానుబాహుడు, విశాలవక్షస్థలమును భయంకరశ్మశ్రువులు గలవాడు. పెద్దతలపాగను ధరించువాడు. సాముచే కండలుతిరిగిన యంగములు కలవాడు. ఖడ్గముత్రిప్పుటలో మహానిపుణుడు. ఉభయవీరులకును అరగంటకాలము తీవ్రముగా పోరు జరిగెను. అయినను తానాజీ ఆయుః ప్రమాణము పరిపూర్తి అయియుండెను. ఉదయభానుని ప్రహారములచే తానాజీవిహతుడై ఏనుగవలె కూలిపడెను. తానాజీ పినతండ్రియగు శేలారు వెంటనే ఉదయభానునిపైబడి వానిని పొడిచిచంపెను. మొగల్ నాయకులందరును హతులైరి. కోటలోనివారి కేదిక్కున్నదియును లేకపోయిరి. బయటి సైన్యము లోపలికి ప్రవేశించి ౧౦౦౦మందికిపైగా హతమొనర్చెను. మిగిలిన వారును అన్నిదిక్కుల చెదరపోయియుండిరి. కొందరు శరణుజేసి ప్రాణముల దక్కించుకొనిరి.

సూర్యాజీ ఢిల్లీదుంబాను క్రిందికిలాగి చించి పారవైచి తమ కాషాయధ్వజమును ఎక్కించెను. అయిదుతోపులు కాల్పించెను. అనిర్వచనీయమగు ఆ విజయధ్వానములు రాయగడ్ లో ప్రతిధ్వనించి విజయఢంకా మ్రోగించెను. సింహగడ్ కోట శిఖరముపై బండ్లకొలది ఎండుగడ్డి కాల్చి నెగళ్లువేసి రాయగడ్ కు విజయవార్త తెలిపిరి. తెల్లవారువరకు ఛత్రపతి శివాజీ మహారాజు సింహగడీని చేరెను. సూర్యాజీ శేలారు మున్నగువా రందరును అతనిని ఎదుర్కొని జయజయ ధ్వానములతో ఆహ్వానించిరి. కాని తనకు ప్రాణతుల్యుడైన, తనతల్లిచే తనకు సోదరుడుగా నిర్ణయింపబడిన తానాజీ మాత్రము ఎదురుకొనలేదు. ఆ శూరాగ్రేసరుడు తప్పక కోటకు బలియయ్యెనని గ్రహించెను. ఆనందమంతయు విషాదముగా మారెను. ధీరోదాత్తనాయకుడు గాన ప్రశాంతముగా కోటనెక్కుచుపోయెను. కోటయంతయు తానాజీకొరకై వెదకుచు నలుదిక్కుల చూచుచు తిరిగెను. తానాజీ శవమును చూచినవెంటనే అశనమువద్ద నిలిచి అట్లే అతనిని చూచుచు కన్నీరు కార్చెను. శవమును కౌగలించుకొనెను. ఎవరో యొకరు "మహారాజా! విలపింపవలదు. ౫౦ మందితోనే ఎవరును సాధించనట్టి ఈ సింహగడీకోట మరల మీ వశమయ్యెను కదా" అని ఎచ్చరించిరి. శివాజీ దుస్సహవిషాదముతో నిట్లు పలికెను.

"గడ్ ఆలా
పణ్
సింహ గేలా"
"గడి వచ్చెను
కాని
సింహము చచ్చెను."

—

సావిత్రీబాయి

మహారాజా శివాజీ దక్షిణ హిందూస్థాన దిగ్విజయ యాత్రకై ౩౦,౦౦౦ సైన్యముతో వెడలి తంజాపూరు వరకు రాష్ట్రము అన్నియు జయించుచు మరల వెనుకకు మరలివచ్చెను. బేలావతి నదీతీరము హావన్న జిల్లా బళ్లారి సమీపించెను. ఇప్పటి రాయలసీమలో చేరిన బళ్ళారి మొదటిపేరు బేల్వాడి. బేల్ అనగా బిల్వము. పవిత్ర బిల్వక్షేత్రము అది. బేల్వాడీ క్రమముగా అపభ్రంశము పొంది బళ్ళారిగా పరిణమించినది. ఆకాలములో బళ్ళారికోట పాలెగారి వశమునందుండెను. శివాజీ సైన్యము నగర సమీపము నందు విడిసియుండగా బళ్ళారిపాలెగారు శిబిరములపైబడి కొందరిని చంపి కొన్ని బండ్లపై సామగ్రిని కొన్ని గుర్రములను పట్టుకొని పోయెను. మహారాజు క్రోధుడై బళ్ళారిని ముట్టడివేసెను. కోటలో తినుబండారము కొంతవరకు యుండుటచేతను, కోటగోడలు పటిష్ఠముగానుండుటచేతను, ముట్టడివేసి [illegible] మహారాజులుంగారు కోటపై బడి గోడలను ద్వారములను పగులగొట్టుటకై సేన కొంతకాలము కొందరిని తీసికొని కోటవద్ద బయటి యుండ్లను తగులబెట్టెను. అయిన్నాళ్లనుండి జ్వాలలు బయలుదేరగా కోటలోనివారు సంచలించి దిగ్భ్రమచెందిరి. ఈసందడిలో తన సైన్యము కోటగోడల నెగ్గబోవను. పాలెగారు తన సైనికులను ఉరికొల్పుకొను చుండగా శివాజీ సైనికు లతనిపైబడి నరికివేసిరి. బళ్ళారి సైన్యము భీతిల్లి పారిపోజొచ్చెను. అక్షణములో పాలెగారి భార్యయగు సావిత్రీబాయి తనభర్త చచ్చెననుటకై సామాన్యులవలె దుఃఖించుచు కూర్చుండక తన [illegible] చేత కత్తిని పట్టి చేతను ఒట్టి పారిపోవుచున్న సైన్యము నరికట్టి తనవెంబడిమ్మని పురికొల్పుకొనుచు శివాజీ సైన్యముపై మహాప్రవాహమువలె ముంచికొనివచ్చి ఆవేశముతో ఒడగొట్టి తక్కిన వారిని కోటనుండి బయటికి తరిమెను. శివాజీ సైన్యము దిగ్భ్రాంతిచెందెను. [illegible] దినములవరకు నిర్విరామముగా యుద్ధము చేయుచు మహారాష్ట్రసైన్య [illegible] నిలిచెను. [illegible] మునాడు మహారాష్ట్రులు ప్రధాన ద్వారమును పగులగొట్టి కోటను ప్రవేశించి [illegible]. తన సైన్యము హతమై చెదరిపోయె. పట్టుబడి [illegible] సావిత్రీబాయి యుద్ధము చాలించెను. ఆమెను శివాజీ వద్దికి గౌరవముతో తీసుకొనివచ్చిరి. శివాజీ మహారాజు ఆమెకు వినయపూర్వకముగా నమస్కరించి గౌరవించి "తల్లీ ఇది క్షాత్రధర్మము నీకు కలిగిన విపత్తునకు నాకు పరితాపము కలిగెను" అని అనునయవాక్యములచే ఓదార్చి ఆమె తన సామంతవర్గములో చేరియుండునట్లు ఒప్పించెను. ఆమెకు [illegible] తుంగభద్రావరకు [illegible] ప్రదేశముల నొసగెను.

—

రాష్ట్రీయ వార్తలు

వరంగల్లు

"రోడ్లపై బార్‌బర్దారి పట్టి వసూలు"

(స్వ ప్రకటనకాళు)

5-11-46.

గోలకొండ పత్రిక సం॥ 11-3 సంచిక 10 (10-8-37)లో "వరంగల్లు రోడ్లపై బార్ బర్దారీపట్టి వసూలు" యను శీర్షిక క్రింద ప్రకటించిన విషయములు విచారించి ప్రభుత్వ ప్రకటనకాళు యిట్లు తెలుపుచున్నారు —

1 జిల్లా పటమునందు బార్‌బర్దారీపట్టి, సవారీపట్టి ప్రభుత్వానుమతితో అనుకుంటును తుండబడిన గుజరుపట్టి మాత్రముకాదు. పురపాలకసంఘవారి పన్నుయునుండి సవారీపట్టి వసూలు చేయబడుచు బార్ బర్దారీపట్టి ప్రతి సం॥ము హర్రాజు చేయబడుచున్నది.

2. ప్రతి బండినుండి దానియందు సగము కన్న తక్కువ, ప్రతి పశువునుండి బరువు వేయబడియున్నను లేకున్నను పురపాలక కోవరణము నందు రాకపోక బార్ బర్దారి సుంకము ముస్తాజరువలన వసూలు చేయబడును. గుజరుపట్టి సవారీపట్టీలలో ముస్తాజరుకట్టి సంబంధము లేదు. చట్టముకను వ్యతిరేకముగా అట్టియిచ్చ బడలేదు, అది వసూలుచేయబడుచున్నది.

3. స్థానిక సుంకనిర్ణయము (3)వ దఫా ప్రకారము బార్ బర్దారీపట్టి, సవారి, బార్ బర్దారి బరువుతోనున్నను లేకున్నను బండ్లపై తీసుకొనబడును. బార్ బర్దారీపట్టి ప్రకటనయందున్న (1) వ విషయమునందు వివరింప బడియున్నది సుంకరహితముగా (2) దానియందు వివరింప బడినవానిపై యెట్టిసుంకము [illegible] బడదు వసూలు చేయబడుటలేదు. ఈవిషయము పరిశీలింప బడుచున్నది.

4 [illegible] కోవరణమునందు [illegible] బడుచున్నది పురపాలక కోవరణములో, సుంకరహితములగు వాటిపై యెట్టిపన్నును తీసుకొనబడుటలేదు.

5. బార్ బర్దారీ పట్టివిషయమై వరంగల్లు పట్టణవాసుల దరఖాస్తులు ప్రత్యేకముగా విచారింపబడుచున్నవి. పురపాలకసంఘవిచారణానంతరము స్థానిక సుంకనిర్ణయమునందు, ప్రకటనయందు భేదముండుటవలన విచికిత్సింపబడుటకు, బార్ బర్దారీపట్టి కేవలము సరకులతో నింపబడియుండు బండ్లపైమాత్రమే వసూలు చేయబడునా లేక ఇదివరకులోకి సవారివిషయమై వచ్చుబండ్లపై నుండవలయునా విచారించుట కన్నతాధికారులకు వ్రాయబడి [illegible] వ్యతిరేకముగా యెట్టి వసూలు [illegible] కుండుటకు పరిశీలించుచున్నారు.

రామడుగు

సనాతనుల సానుభూతి

(స్వ విలేఖరి)

6-11-46.

మొన్న 6-11-46 వారు [illegible], బాలాసు, ధర్మపురి, బ్రాహ్మణ [illegible] శ్రీ

అనంతాపురము

భజనసమాజమునకు విరాళములు

5-11-46.—

వెంకటేశ్వర భజనసమాజ కార్యదర్శులు వ్రాయుచున్నారు:—

కలరా

ఈ గ్రామమునకు దరి పరిసర గ్రామములలో కలరావ్యాధి వ్యాపించియున్నది. కర్షకులు లేనందున పైవలకే గాక ప్రజలకుపకారము చాలా యిబ్బందులు కలుగుచున్నవి. దీనికి [illegible] అనుగ్రహము కలుగుటకు గ్రామస్తులందరు విరాళములు, చందాలుపోగుచేసి ప్రతిరోజు రాత్రి 4 గంటలు భక్తితో భజన సల్పుచున్నారు. ప్రతి శనివారము భజనలతో నూరేగింపు జరుపుచున్నారు. ఇంతవరకు భజనసమాజమునకు రు 11లు, 1 పెట్రోమాక్సులైటు దాతపూర్వకముగా లభించినది.

పరమాత్ముడు సీఘ్రకే అల్లాడుచున్న అమాయక జనులమొరల నాలకించి కర్షము కురిపించు గాక!

కారేపల్లి

హత్యావివరము

5-11-46 —

వరంగల్లు హరిజనసేవకసంఘ కార్యదర్శిగారిట్లు దెలుపుచున్నారు:—

వరంగల్లుజిల్లా హరిజనసేవక సంఘాధ్యక్షుడగు పర్సా సీతారామచంద్రరావుగారి హత్య కారణము వారి ప్రజాయుద్యమమనియు, వితోధ-తీవ్రత్వము జరిపినటులను కొందరమహావదుటు తెలియుచున్నది. పై ప్రకటనకు రహస్య మెరుగుటకు లేఖలు వ్రాయుచున్నారు. హత్యావివరములు పత్రికలలో ప్రకటింప బడ వలయునని యెట్టి యుపోహలకు వీలగుచుండుట వలన [illegible] కేవలము వ్యక్తిత్వవవహారముల సందర్భమున జరిగినదిగాని ప్రజా యుద్యమము లందు తన్మూలము లగుటవలన జరుగలేదని ప్రజాసేవకులకు, మిత్రులకు, సంఘ శ్రేయోభిలాషుల కందరకి విశదపరచుచున్నాము.

వీరి హత్యవలన యీ ప్రాంతపు యుద్యమమునకు మిక్కిలి నష్టము కలిగినదనుటకు విశ్వయము

యం కె చెట్టి శ్రీనివాసరావు వకీలు గారి యింటి కి (20) తెల్పుకి జనములకు మించి విచ్చేసి విం దారగించి వేదో[illegible] నొసగుట చాలా ప్రసిద్ధ దారుణము అధునిక ఆచరణ [illegible] యందు తమ పవిత్ర హృదయము [illegible] కార్యరూపము నజూపిన మద్రాసు గ్రామస్త్రీయమువారు పూజనీయులు.

రామడుగు పోలీసుఠాణాలో దొంగతనము జరిగినది దొంగలు పట్టుకొను స్థానములో దొంగలు పట్టుకొనిరన్న ఆశ్చర్యకరము— అంతేకన్న మరేమి?

భిలేషాపురము

గుప్తప్రచార వివరములు

పోలీసువారు చర్య నిలిపియుంచుట

"ఒక శ్రేయోభిలాషి"

6-11-46 —

ఇదివర కీపత్రికద్వారా యీ గ్రామమునందు గుప్తప్రచారమొకటి జరుగుచుండుట పాఠకులకు విదిత పరచియుంటిని. కాని యింతవరకు ప్రచారక సంఘసభ్యు లెవరని దానివివరములు తెలుపుటకు బూనుకొనకుండుట కొచనీయము. గ్రామమునందు జరుగుచున్న దుర్నీతికార్యము లంతటితో కప్పి పుచ్చబడకుండినయెడల సంఘవారికి తెలియకుండుట చిత్రము నాకు తెలిసినంతవరకు విషయములుల గలవు —

సుమారు 4,5 సంవత్సరాల నుండి బిబిధ ప్రాంతమందలి మొటూరు గ్రామస్థులగు వివిశిష్టవైశ్య పూజారులగు శ్రీవరదాచారిగారు, వారి కుమారులగు బుచ్చయ్యగారు యీ గ్రామమునందు నివాసమేర్పరచుకొని నేటివరకు "అర్థం ప్రాణం ఆచార్యస్వాధీనం" అను రహస్యమును గ్రామమందలి వారికి యిహపర సౌఖ్యములు కార్యరూపమున బోధించుచు భక్తులవలన అంగ, అర్థ, భోగ, స్నాన శుశ్రూషలు జరిపించుకొనుచున్నారు. పరిశీలకులకు భిన్నరూపము తేర్పడు చేసినాయని గ్రామాధికారులు 1-4-[illegible] తేదీన పోలీసువారు రిపోర్టు చేసిరి దీనివలన బంధువిరోధము, గుర్వాజ్ఞా పాము కలుగకుండ సంఘమువారందరేక యుక్తి బలములతో వ్యవహారము మించకుండ నిర్ణయించ చేసినటుల తెలియుచున్నది. ఇంతవరకు వ్యవహారమట్టే నిలిచియుండుట కన్యకారణ మేమియు నుండనేరదు.

గురుదక్షిణ

ఇంతకాలము గురు ప్రసాదము [illegible] శిష్యులు శక్తికొలది గురులవారికి దక్షిణలర్పించుకొని ధన్యులైరి. దీనివలన గురువుగారు సుఖ వ్యాధులకు పుట్టినిల్లై తమ కుమారునికి వీరము, బోధనాధిపత్య మర్పించి విశ్రాంతికై రాయగిరి గ్రామమునకేగిరి. ఇప్పుడు వీరు తంత్రీకన్న గొప్పవారని ఖ్యాతిగడించుచున్నారు.

లోణవెల్లి

[ఒక విలేఖరి]

5-11-46, —

కాలమానము

ఇదినిజాముకు తాలూకాలో చేరిన గ్రామము. మృగశిర కార్తెయందు కుచ్చువలసిన వర్షముకురియలేదు. ఆరుద్ర, పునర్వసు కార్తెలలో కొద్దిగా కురిసినది. మొత్తముపై పైరులకు కావలసినంత వర్షము కురియనందున యీ గ్రామమందలి మూడు చెరువులలో నీరునిలువకుండ నున్నది.

చెరువులు

ఈ గ్రామమందు మూడు చెరువులుగలవు. గతపూర్వ యుగాదులనుండి పరిశోధకులు[illegible]యముల వ్యయపరచి చెరువుల బాగుచేయించిరి. ఈ గ్రామమునకు నీటిసౌకర్య మధికముటవలన చుట్టుపట్టు గ్రామములకన్న యిచ్చట వరిపంట లెక్కువగా పండింపబడుచున్నవి. ఈసంవత్సరము జలము లేనందున ప్రజలందరు పైరు నష్టమగునని దుఃఖించు చున్నారు.

దేవాలయములు

ఈ గ్రామములో రెండు ప్రాచీన దేవాలయములు గలవు కాని అర్చకులతోపాటు యిచ్చటి వైశ్యులకు భక్తిభావము లంతగా లేనందువలన దేవాలయములు పాడుదిబ్బలగుచేమోయని యనుమానము కలుగుచున్నది.

పాఠశాల

ఇప్పుడు ప్రాథమిక పాఠశాల గలదు బాలుర సంఖ్యయు[illegible] ఉపాధ్యాయుడు లెద్దరు సరిపోవుటలేదు. ఏదష్య కాఖవారు త్వరలో మరొకరిని నియమించిన బాగుండును.

అపూర్వమైన గొప్పధార్మిక తెలుగు ఫిలిము

దశావతారములు

ఇందుపాల్గొను నటకావతంసములు

పారుపల్లి సత్యనారాయణ,

దొమ్మేటి సత్యనారాయణ

బాలభాగవతార్.

భి. రాధాకృష్ణమూర్తి,

మాస్టర్ బొండాం.

నగరాజకుమారి. గిరికుమారి.

అనసూయ

ఇంతకు ముందెన్నడును

యిట్టి ఫిలిమ్ రాలేదు

ఇట్టి మహోత్తర విషయము

నెన్నడు చూడబోరు

PRODUCED AT SARASWATI CINETONE POONA

QUALITY PICTURES

"DASHAVATAR"

PRODUCED AT SARASWATI CINETONE POONA

గాంభీర్యమైన దృశ్యములు రసములొలుకుపాటలు

ఇంపీరియల్ టాకీసు

శికింద్రాబాదు

21 ఆగష్టు 1937 శనివారము మొదలు 15 మెహర్

వేచియుండుడు! వేచియుండుడు!!

His Master's Voice

హచిన్సువారి అమోఘమైన రికార్డులు

"తెలుగుభాషలో"

కృష్ణలీలలు	[illegible] రాజు కం, మాస్టర్ రాజేశ్వరరావు
మాయాబజారు	మిస్ శాంతకుమారి, మిస్టర్ ఎస్. లక్ష్మణస్వామి
కనకతార	మిస్ కమలకుమారి
ద్రౌపదీ వస్త్రాపహరణము	మొదలైనవి,

మనోరంజకములగు పాటలు యీ సెట్టులయందున్నవి.

వివరములకు —

బి జి. చిమల్గి

జాంబాగు, హైదరాబాదు దక్కన్.

ఓరియంటల్

కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్

(బ్రాంచి) ఆబిద్ బిల్డింగ్సు హైదరాబాదు.

టెలిఫోను నం 701 టెలిగ్రాం "[illegible]"

వడ్డీరేట్లు

కరెంటు ఎకౌంటు	2°/o
సేవింగ్సుబ్యాంకు	4°/o

వెండి, బంగారు నగలపై కలుపగలవస్తువులపై ద[illegible] వ్యాపారులకు

అప్పుయివ్వబడును

ఫిక్సెడ్ డిపాజిట్ల నిబంధనలు నడుగువారికి కరబున్నమైనా తెలుపబడును.

భాదుర్ సరి [illegible]

కాషియర్. ఏజంటు

ఆంధ్ర ఇన్సూరెన్సు

కంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీస్—మచిలీపట్టణం

ప్రకటన

నాకుమారుడు కావర్తినారాయణ ఆంధ్రఇన్సూరెన్సుకంపెనీలో తనజీవితమును భీమాచేసియుండెను ఇతడు రెండుసంవత్సరముల కిస్తులుమాత్రమే చెల్లించి, రుగ్మతనొంది, మరణించినాడు. మరణించినవెంటనే, కంపెనీయొక్క ఏజెంటుగారగు శ్రీయుత గా. జగన్నాధంగారు యితనిభీమాశ్రైమునకు సంబంధించిన కాగితముల నన్నింటిని కంపెనీవారికి పంపుటయందు అన్నివిధముల తోడ్పడియుండిరి. ఇట్టికాగితములు కంపెనీకిచేరినవెంటనే యెట్టి ఆలస్యమునుచేయక నాకుమారుని భీమా మొత్తము రు 1,000/— (వెయ్యిరూపాయలు) దీనిపై వచ్చినటువంటి లాభములు, యిరువదినాలుగు రూపాయలున్నూ, నాకోడలగు కావర్తి మహాలక్ష్మకు పంపగా అట్టిరూపాయలను ఆమె అందుకున్నదని తెలుపుటకు సంతసించుచున్నాను.

ఈసంస్థ ఎల్లకాలము దినదినాభివృద్ధిగాంచి ముందువకు రాగలందుకు దేవుని ప్రార్థించుచున్నాను.

వెంటనేమీజీవితముల నీకంపెనీయందే భీమాచేయుడు.

ఇట్లు

(సం) కావర్తినరసింహులు

ది 4—8—37

ఏజన్సీషరతులకుగాని ప్రాస్పెక్టసునకుగాని ఈదిగువవారికివ్రాయుడు

గా. జగన్నాధం

చీఫ్ఏజంటు

సికింద్రాబాదు-దక్కన్

గోలకొండపత్రిక

ఈశ్వరనామ సం॥ర శ్రావణశు॥ ౧౦

సోమవారము

మనప్రధాన మంత్రిగారి హితచింతనము

రైట్. ఆ. డాక్టర్. సర్. హైదర్‌నవాబు జంగుబహద్దరుగారిని ఇటీవల ఆక్స్‌ఫర్డు విశ్వ విద్యాలయమువారు డాక్టరుబిరుదములో గౌరవించినది పాఠకులందరెరిగినవిషయమే. ఇట్టిగౌరవము ఆక్స్‌ఫర్డునుండి పూర్వ మొక్క సర్. సాలార్‌జంగుగారికి మాత్రమే ప్రసాదింపబడియుండెను. ఆ సర్. సాలార్‌జంగుగారు చిన ప్రచ యము, మేధావంతము స్తుతరము కృషిచేయుచుండువారును ప్రజానురంజకుడును అగు రైట్ ఆ సర్ హైదరీగారి కిప్పుడా బిరుదము లభించినది. ఇది హైదరాబాదు రాష్ట్రమున కంతయును లభించిన గౌరవమని భావించిన తప్పుకాదు.

సర్. హైదరీగారు ప్రధానామాత్యపదవి స్వీకరించిన కొలదిదినములలోనే ఇంగ్లాండునకు పోవలసి వచ్చెను. మొన్న మొన్ననే అచ్చటినుండివాపసు వచ్చిరి. వచ్చి రాకమునుపే వారు రాజ్యాంగ కార్యములందు అపారమైన శ్రద్ధ తీసికొనుచున్నారు. ఇది వారికి సహజమైనట్టిది. కేవలము హైదరాబాదు రాష్ట్రమునందేకాదు. బ్రిటిషిండియాయందును ఇంతటిపరిశ్రమ చేయునట్టివానిని గురించి మేము వినియుండలేదు.

మొన్న గురువారము ఆగష్టు ౫ వ తేదినాడు ఉస్మానియా విద్యాపీఠ భవనములో సర్. అక్బర్ హైదరీ గౌరవార్థము గావింపబడిన విందులో ప్రధానమంత్రిగారు బయటపెట్టిన యీక్రింది వాక్యములు విని యానందించని రాష్ట్రీయుడుండడని మాయభిప్రాయము.

> "ప్రజలకోరికలు అభిమతములు నెరవేర్చగా క్రమపద్ధతి ననుసరించి ప్రభుత్వమువారికి విశదమగు సౌకర్యములు పరిపాలనమునందు యేర్పడునదియు, ప్రభుత్వమువారు రక్షించదలచునది, అభివృద్ధి కాంక్షించు పద్ధతులు ప్రజల కెరిగించుచు చిరంతనలోకమార్గములో యభిమతములను నెరవేర్చుచున్న దనునది నిరూపించుట కవకాశములు కలిగింపబడునదియు ఆశించుచున్నాను. హైదరాబాదునందు పాలకులు, పాలితులనెట్టి భేదములేదు. ఉభయులు యాదర్శము ఒకటే. ఉభయులకు ధ్యేయము లొకటైనను ప్రాణము మాత్ర మొకటిగా గలదు."

అధునిక రాజ్యాంగ పద్ధతులలో ప్రపంచమంతటను దినదినము తీవ్రమైన మార్పులు జరుగుచున్నవి. ఎచ్చట చూచినను ప్రజాపరిపాలనము లేప్రాధాన్యత వహించుచున్నవి. అచ్చటచ్చట నిరంకుశాధికారములు తలలెత్తినను అవి తాత్కాలికములేయని గమనింపవలెను.

మనకు ముఖ్యముగా ఆదర్శపాత్రమైనది ఇంగ్లీషుపార్లమెంటరీ ప్రభుత్వము. అచ్చటరాజుగారు పాలించుచున్నను నిజముగా వారుప్రజాప్రతినిధులగు పార్లమెంటు సభ్యుల తీర్మానములనే అమలులో పెట్టవారైయున్నారు. వారుపార్లమెంటు నిర్ణయమునకు విరుద్ధముగా నడచుకొనరాదని వారుగా నుండునట్లు ఆచారమేర్పడియున్నది.

మన హైదరాబాదులోను మన కొక శాసనసభయున్నది. కానిఅందు అధికారవర్గము వారే హెచ్చుగా గలరు. అయినను మన ప్రభుత్వము వారు నిరంకుశులని చెప్పుటకు సాహ

తిరువాన్కూరుసంస్థానము

గతసంవత్సరమున తిరువాన్కూరు సంస్థానము పేరు కేవలము ఇండియాలోను ఆసియా ఖండమునందేకాక ప్రపంచమం దంతటను మారుమ్రోగినది. అకస్మాత్తుగా ఇట్టిఖ్యాతికి కారణభూతులైనవారు తత్పరిపాలకులగు మహారాజులుంగారే. వయసులో చిన్నవారే అయినను వారిభావములు ఆశయములు, మతాభిమానము నేడనుభవశాలురగు వృద్ధులకు సహితము లేవనుట నిశ్చయము. ప్రాచీనకాలమునుండి సాంప్రదాయానుసారముగా కొన్నిమూఢాచారములు తిరువాన్కూరు సంస్థానపు హిందువులలో ప్రబలియుండుటచే వీరిలో ననేకులు ఇతరమతముల నాశ్రయించిరి. అందువలననే ఆ సంస్థానము హిందూరాజుల పరిపాలనములో నుండినను అచ్చటిజనసంఖ్య మాత్రము కులాచారముల కాఠిన్యమును వ్యక్తపరచుచున్నది.

హిందువులు	౨౦,౯౨,౯౨౩
క్రైస్తవులు	౧౬,౦౪,౪౭౨
మునల్మానులు	౩,౫౩,౨౭౪

౧౯౨౧ నుండి ౧౯౩౧ వ సంవత్సరము వరకు అనగా ౧౦ ఏండ్లకాలములో పై మతస్థుల అభివృద్ధి ప్రతిశతిఇట్లుగలదు.

హిందువులు	౨౨.౯
క్రైస్తవులు	౯.౭
మునల్మానులు	౩౦.౬

తిరువాన్కూరుపరిస్థితులను కన్నులార చూచుచున్నను సనాతనులింకను గుణపాఠము నేర్చుకొనక పోవుట ఖేదావహము. ఇంకను అస్పృశ్యతానివారణవిషయములో సనాతనులకు ప్రాతికూల్యత దట్టముగానున్నది. ఈ ప్రాతికూల్యత మనకు లాభదాయకమో నష్టహేతువో యూహించుట త్యవసరము.

తిరువాన్కూరు దినదినము అభివృద్ధిగాంచుచున్నది. శ్రీమహారాణీగారు, శ్రీమహారాజులుంగారు, దివానుగారగు సర్ సీ. పీ. రామస్వామిఅయ్యరుగారును దీనికి ముఖ్యులు. అహోరాత్రములు ప్రజలు అభివృద్ధి వట్టిమాటలతో గాక క్రియారూపమున గోరు ప్రభుత్వము గల రాజ్యమునందు నామమాత్రమునకైనను ప్రజలకు కొరతలుండ వీలులేదు!

తిరువాన్కూరు సంస్థానములో విద్యాభివృద్ధి ఆశ్చర్యకరముగా హెచ్చుట

సింపము. ప్రజాభిప్రాయమును ప్రభుత్వమువారు ఆదరించుచు వచ్చినారే కాని తీవ్రముగా ప్రతిఘటించి నిరాదరణము అంతగా చూపినవారుకారు.

అయినను సర్ హైదరీగారు వాగ్దత్తముచేసినట్టి సంస్కారములు రాష్ట్రముయొక్క కీర్తిని సర్వత్ర వ్యాపింపజేయు ననుటలో సందేహ మేమియును లేదు.

సర్. హైదరీగారికి మేముధన్యవాదములిచ్చుచు వారి ప్రజాప్రీతికై సంతోషము ప్రకటించుచు వారివలన దేశమునకు భావికాలమందు అపూర్వలాభములు కలుగునని విశ్వాసమును ప్రకటించుచున్నాము.

స్థానికవార్తలు

హైదరాబాదుఆయుర్వేద వైద్యసంఘము

౩-౮-౩౭వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం ౩ గంటలకు ఆయుర్వేదాశ్రమమునందు సంఘకార్యదర్శులగు డా కే. బి. ఎ. ఆచార్య, ఎ ఐ ఎ సి గారి యధ్యక్షతక్రింద సంఘపు ముప్పదియొకటవ సాధారణ సమావేశము జరిగెను. దైవ ప్రార్థనానంతరము అధ్యక్షులు వారుకటి సభావృత్తాంతములను సభ్యులకు తెలియపరచిరి.

వార్షికోత్సవమును జయప్రద మొనరించుటకు యిద్దరు సంయుక్త కార్యదర్శులు ఎన్నుకొనబడిరి.

సభ్యులను చేర్చుటకు ౫ సభ్యులుగల ఒక ఉపసంఘమును ఎన్నుకొనిరి.

ఖాళీయైన కార్యనిర్వాహక స్థానములకు హకీం సాంబయ్య, హకీం సి. బాలారాముగార్లు ఎన్నుకొనబడిరి. అధ్యక్షులచే తయారుచేయబడిన చిత్తుతీర్మానము చర్చించి అంగీకరించిరి. పదట ఆయుర్వేద వైద్యుల ప్రస్తుత పరిస్థితులను, వీరిపై ప్రభుత్వమువారవలంబించిన నూతనపద్ధతులను శ్రీమాన్ వైద్యరాజ తిరువెంకటాచార్యగారు నిజ పరిస్థితులను నిర్ధారించుచు దాని లాభనష్టములను వివరముగ చర్చించి ఉపన్యసించిరి. ఈ క్రింది తీర్మానము యేకగ్రీవముగ అంగీకరించబడినది.

"ఆయుర్వేద వైద్యుల ప్రస్తుత పరిస్థితులను చూచి ప్రభుత్వమువారు నూతనముగ నేర్పరచిన పరీక్షాపద్ధతి యొక్క ఆశయమును బాగుగ ఉపయోగించి, ఏప్రాంతపు వైద్యులను ఆప్రాంతీయ భాషలతో పరీక్షించి అర్హతను నిర్ణయించుటకై అయా భాషలలో వర్తులగు వైద్యులను నియమించి వైద్యులకు సదుపాయమును కలిగించవలెనని ప్రభుత్వమువారిని ప్రార్థించుచు తీర్మానించు చున్నారు." అట్టిపై తీర్మానమును వైద్యశాఖ కార్యదర్శిగారికి పంపుటకై తీర్మానించ బడినది.

వైద్యమునకు ప్రవేశపెట్టుచు అధ్యక్షులు ఈ నిజాంరాష్ట్రమున నివసించు ప్రజలు అనేక భాషలు మాట్లాడువారు గలరనియు (ఉర్దు, తెలుగు, మహారాష్ట్ర, కన్నడ, తమిళ, గుజరాతి, ఫార్సి) అన్ని భాషలవారిని ఒక్క ఉర్దులోనే ప్రశ్నించుటయు అచ్చటి అనువాదకుడు చెప్పినదానినే విశ్వసించి పరీక్షా ఫలితమును నిర్ణయించుట కేవలము న్యాయము గాదనియు అట్లు చేయుటవలన అనేక ఇబ్బందులు కలుగ వచ్చుననియు కనుక ప్రభుత్వమువారు పై సంఘమువారి తీర్మానము ననుసరించి ప్రజలకు న్యాయమును దయచేయించ గలరనియు ప్రార్థించు చున్నారనియు చెప్పిరి.

సంఘపక్షమున నొక "రాత్రిపాఠశాలను" నిర్వహించి ప్రస్తుత శాస్త్ర పరిచయము పూర్తిగలేని వైద్యులకు సహాయపడుటకై నొక తీర్మానమును కార్యదర్శిగారే ప్రవేశపెట్టబడి అంగీకరించబడినది. రాత్రిపాఠశాల వివరములు బి ఎ ఆచార్య ౧౭౪ సుల్తానుబజారుకు వ్రాసి తెలిసుకొనవచ్చును.

శుభావహము. అప్రభుత్వము వారువిద్యాశాఖపై విరివిగా వ్యయము చేయుచుండుటయే ప్రబలకారణము. వీరువిద్యపై వ్యయము చేయునట్లు మరియేశాఖపై చేయుటలేదు. వివిధశాఖలపై తిరువాన్కూరు దర్బారువారు చేయువ్యయ మిట్లుగలదు-

ప్రతిశతి

విద్య	౨౨.౫
నిర్మాణశాఖ	౧౧.౮
వైద్యము	౯.౩
న్యాయశాఖ	౫.౯
పోలీసు	౩.౪
సైన్యము	౩.౫
పరిపాలనము	౯.౮
ఇతరములు	౧౮.౧

ప్రతిశతి ౨౨ పాళ్ళకన్న హెచ్చుగా విద్యాశాఖపైవెచ్చించుట బహుశా ఈయొక్క సంస్థానమందే యనవచ్చును. బ్రిటిషిండియాలో కాని, ఇతరదేశీయ సంస్థానములలోకాని, ఇంత గొప్పమొత్తము విద్యకై వ్యయము చేయబడుటలేదు, ఈవిషయమునందు సహితము తిరువాన్కూరు సంస్థానము అందరికిని ఆదర్శప్రాయమైనదగుచున్నది.

పంచదార ఫ్యాక్టరి

నైజాం పంచదార ఫ్యాక్టరికి సుప్రసిద్ధ ఆంధ్రప్రముఖులగు శ్రీపింగిలి వెంకటరామారెడ్డిగారు డైరక్టరుగా నియమింపబడిరి.

యువరాజుగారి ఆగమనము

బీరారు యువరాజుగారగు నవాబు మొజుంజా బహద్దరు వాలాషాన్‌గారు ఆగష్టు మాసాంతమున నగరమునకు తెంచునటుల తెలియుచున్నది.

షుగర్‌టారిఫ్‌బోర్డు

సర్ జాఫ్రి బ్రికెన్ కే. సి. ఐ. ఇ సి యస్. ఐ ఐ. ఐయస్‌గారి యధ్యక్షతక్రింద భారతప్రభుత్వమువారు నిర్ణయించిన పంచదార పరిశ్రమ సుంకవిచారణ సంఘమువారు ౮ ఆగష్టుకొక నగరమునకు తెంచి గవర్నమెంట్ క్వార్టర్సు లేక్‌వ్యూ గెస్టు హౌసులో బసచేసిరి. మొదట అందు సమావేశమైరి. మనప్రభుత్వశాఖలగు మాలు, వ్యవసాయక, సహకార, మార్కెటింగ్, కరోడ్గిరి, సంఖ్యసంగ్రహ, వాణిజ్య, శాఖల నైజాం పంచదార కర్మాగారప్రతినిధులు హాజరైరి. బోర్డువారిదివరకు పంపిన ప్రశ్నలకు ప్రభుత్వమువారిచ్చిన ప్రత్యుత్తరములే వివరముగా చర్చింపబడినవి. వానియందలి ముఖ్యాంశములు:—

రాష్ట్రమందలి చెరుకుపంటపరిస్థితి, పైరుకగు చిన్నవ్యయము, వెలయొక్క హెచ్చుతగ్గులు, పంచదార, బెల్లముగురించి బజారువివరములు, పంచదార బెల్లము వర్తకులు బోర్డువారికి వివరములన్నియు విశదపరచిరి.

మధ్యాహ్నము బోర్డుసభ్యులలో కొందరు హిమాయతుసాగరు ప్రభుత్వమువారి వ్యవసాయకప్రదేశమునకేగి అచ్చట చెరుకుపై జరుపబడుచున్న ప్రయోగములను వీక్షించిరి. బోర్డు అధ్యక్షులు, సభ్యులు తమకార్యదర్శితో, భూమ్యాదాయ మంత్రిగారితోబడి నిజామాబాదుకి మంగళవారముకోజా హాలుక్దారుగారితో నైజాం షుగర్ ఫ్యాక్టరి ప్రదేశమును, చెరుకుపంటను, రుద్రారమందలి ప్రభుత్వమువారి వ్యవసాయశాఖ ప్రదేశము వీక్షించిరి. నిజామాబాదు పురభవనమునందు వీరు జిల్లాయందలి పంచదార బెల్లపువర్తకుల ప్రతినిధులు, చెరుకుపైరుచేయుచున్న రైతులతో సంభాషించుచు వివిధరకములగు చెరుకుపంటల వ్యయమునుగురించి ఆలోచించిరి.

బుధవారము మధ్యాహ్నము వీరు తిరిగి నగరమునకేతెంచి ప్రభుత్వాధ్యక్షులతో కలిసి నైజాం పంచదార కర్మాగారపు డైరక్టరుల మేనేజింగు యేజంట్లతో మాటలాడి సాయంకాలము ఢిల్లీకి ప్రయాణమైరి.

ప్ర. ప్ర శాఖ

ఆంధ్ర ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

వరంగలులో నున్న సెంట్రలు బ్యాంకు బ్రాంచినందు మాకంపెనీ తాలూకు అకౌంటును తెరచియుండుటవలన వరంగలు, హనుమకొండ, కాజీపేటలయందున్న మా పాలసీదార్లు మాకంపెనీకి చెల్లించవలసిన ప్రీమియములను ఈబ్యాంకునందు మా కంపెనీ ఖాతాకు చెల్లించి బ్యాంకురసీదును బడయవచ్చునని చీఫ్ యేజెంటు తెలుపుచున్నాడు.

చెట్లకు కట్టుట

వర్నంపల్లి నగర పరిసరప్రాంతములందు కొన్నిరోజులనుండి బలాత్కారములు జరుగుచున్నటుల విచిత్రపద్ధతు లవలంబించి ప్రయాణీకుల మోసగించుచున్నటుల తెలియుచున్నది. వారవలంబించుచున్న పద్ధతిటుల గలదు:—

వీరికొక సంఘమున్నటులగలదు. సుమారు ౭౦-౭౫ ప్రాయముగలవాడొకడు దోవలో కూర్చొని ప్రయాణీకు లెవరైన వచ్చుచున్నటుల వెరిగి తాను ప్రయాణీకుడుగా నటించి వారిని వెంబడి కొంతదూరమేగుచు, దోవలోనే తనవారి సాయముతో ప్రయాణీకునివద్దగలవి దొంగలించి వానిని చెట్టుగామోది కండ్లకుబట్టగట్టి చివరకు చెట్టుకు కట్టివేయుచున్నారు.

తోటపనుల కొళ్ళప్రదర్శనము

జనవరి (౧౯౩౮) మూడవవారము పైప్రదర్శనము జరుపుట కాలోచింపబడుచున్నది. ప్రదర్శకులు తమవస్తువులను చేర్చి ప్రదర్శనమును పూర్వముకన్న చక్కగజయప్రదముగా జరిగించుటకు మునుముందే తెలుపబడుచున్నది. అత్యుత్తమ ఫూలనమూనాల అవసరముగలదు ప్రదర్శనమునకు వస్తువులపంపువారు వ్యవసాయశాఖయందలి నిపుణులతో ఆలోచించి లాభము గడించవచ్చునని ప్రకటనశాఖవారు తెలుపుచున్నారు.

బెంగాలు డిటెనూల కనికరించు వారల ఘోష

బెంగాలు మంత్రు లంగీకరించకుండుట

శాసనసభలో కాంగ్రెసు పక్షమువారి తీర్మానము ఓడుట

బెంగాలు రాష్ట్రములో డిటెనూల సమస్యయొకపెద్ద అందోళనను కలిగించుచున్నది. మొదట డిటెనూలనగా ఏమో తెలిసికొనవలెను. పూర్వము శాసనోల్లంఘనోద్యమ సమయములందును ఇతర సమయములందును బెంగాలులో యూరపియాధికారులపై బాంబులు వేయుట అధికముగా నుండుటచేతను, అప్పుడు విప్లవకారులు నిజముగా ఎవరో గుర్తించుటకు సాధ్యము కానందువలనను, బెంగాలు ప్రభుత్వమువారు దౌర్జన్యపద్ధతులచే ఎక్కువ అకర్షించబడువారలని అనుమానముగలవారల నందరిని పట్టుకొని, అయా పట్టుపడినవాని వైఖరినిబట్టి, కొందరిని సొంతఇండ్లలోను, కొందరిని గ్రామములవరకును, కొందరిని ఎక్కడనో దూరముగ కిలిచములలోను, కొందరిని బంధువుల ఇండ్లలోను, కొందరిని చెరసాలలలోను, కొందరిని ఇతరగ్రామములలోను, వారిపై నేరముమోపి న్యాయస్థానములో విచారణచేయించకనే, పైచెప్పిన ప్రదేశములనుండి ఎక్కడికిగాని కదలరాదని నిర్బంధపాశములలో నుంచుటకు పోలీసులకు అధికారము లిచ్చిరి. పోలీసులు ఆయధికారముల నుపయోగించి పదులకొలది నందిని ఈవిధముగ నిర్బంధములపాలుచేసిరి. ఈవిధముగ కాంగ్రెసువార లెందరో నిర్బంధములపాలైరి. ఇది బెంగాలు కాంగ్రెసు వారికి నిరంతరము ఆగ్రహము కలిగించుచున్నది. ఆవిధముగ నిర్బంధించబడినవారలలో అనేకులు తమకు తగిన సౌకర్యములు లేక బాధపడుచుండుటయే గాక, వారలను నమ్ముకొని జీవించుచున్న తల్లిదండ్రులకును, కుటుంబములకును ఇంతింతయని చెప్ప వీలుకానంతకష్టములు కలుగుచున్నటుల కాంగ్రెసు వారలచే కనుగొనబడినది. శాసనోల్లంఘనము చాలించబడి వాలుగేండ్లైనను, విప్లవచర్యలు చాల తగ్గినటుల ప్రభుత్వమువారే తమనివేదికలలో ప్రకటించుకొనుచున్నను, శాసనోల్లంఘన ఖైదీలెందరో విడుదల చేయబడినను ఈవిధముగ డిటెనూలను నిర్బంధములలో నుంచుట ఏమియని బెంగాలీయుల హృదయము తీరుకొనిపోవుచున్నది. ఇట్టివారల బాధ తక్కినవారికి మాత్రము కష్టమనిపించకుండునా? ముఖ్యముగా కాంగ్రెసువారలలో కొంతమంది దుష్టాభిప్రాయముగలవారి విచారణ లేకుండ ఇట్లు వందలకొలది నందిని జైళ్లలో నుంచుట ఆనాగరిక చర్యయని పలుమారులు ఘోషించిరి. పండిత జవహర్లాలు నెహ్రూ ఈవిషయమున మనస్సులో ఉద్రేకము చేసినమాత్రము అపుకొనలేదు. ఈ డిటెనూలను వదలిపెట్టవలెను, లేదా వారలపై న్యాయరీత్యా నేరములుమోపి న్యాయస్థానములలో పక్షముగ విచారణనైన చేయించవలెను అని దేశీయులు అందోళన చేయుచున్నారు.

పూర్వము ప్రజలచేఎన్నుకొనబడినమంత్రులు ఈ విషయములలో అధికారముగలవారలు కానందున అప్పుడొక విధముగ నుండెను. కాని గత ఏప్రిలు మాసములో రాష్ట్రీయ స్వాతంత్ర్యము వచ్చినతర్వాత ప్రజలచే ఎన్నుకొనబడినవారే అన్ని రాష్ట్రములలోను మంత్రులైయున్నారు. దేశీయులైన మంత్రులు తోడి దేశీయులగు ఈ డిటెనూలనువిడిపించుట న్యాయమైయుండ, బెంగాలు మంత్రివర్గము వారు డిటెనూలను విడుదల చేయుటలో అమితాలస్యము చేయుచుండుట బెంగాలీయుల యొక్కయు తక్కిన కాంగ్రెసువారల యొక్కయు హృదయములకు మరింత ఉద్రేకము కలిగించినది. సుభాసు చంద్రబోసుగారు తామింకా జబ్బుస్థితిలోనుండి ఈవిషయమున నెయు అందోళన చూడ వారివ్యాధయ మెట్లు ఏమాత్రము శాంతి లేక యున్నదో తెలియగలదు.

ఇదుకు బెంగాలు శాసన సభలో ప్రభుత్వ ప్రతికూల పక్షమున నుండి అల్ప సంఖ్యాకులైన కాంగ్రెసు పక్షమువారు శాసనసభ సమావేశమైనపుడు డిటెనూలను వెంటనే విడుదల చేయవలెననిగ ఒక తీర్మానము చేయించవలెనని ప్రయత్నించిరి, ఈ తీర్మానమే గెలిచినచో ఇప్పుడున్న మంత్రివర్గముపై విశ్వాసరాహిత్యము వెల్లడించబడినట్లే యగునని మంత్రివర్గమువారు భయపడిరి. అసలు డిటెన్యూలప్రశ్న గాక రైతుల సౌకర్యములు మున్నగు కొన్ని ఇతరవిషయములలో ప్రజాపక్షము పోయిన ఎన్నికలలో చేసిన వాగ్దానములను తీర్చుటకు అనుగుణముగ ఫజ్లుల్ హక్ (ప్రధానమంత్రి) గారి మంత్రివర్గము అచరించుట లేదని అపక్షమందలి కొందరు సభ్యులు చిటికిమాటికి హెచ్చరికలను చేయుచునేయుండిరి. ఇందువల్ల ఈడిటెనూ సమస్యలోకూడ ప్రజాపక్షమువారు అపక్షము తరఫున ఎన్నికలలో నిలచి శాసనసభ కెక్కిన తమను ప్రతికూలముగ ఓటుచేసి పదభ్రష్టులనుచేతురేమో యని హక్‌గారికి బెంగకూడ గలదు, అందువలన మొదట తనపదవినిలుపుకొను కొరకై వారు యత్నము చేసికొనసాగిరి. డిటెనూలను వదలిపెట్టినచో తాము కాంగ్రెసు పక్షీయులకొను కొట్టివేయుట కాక ప్రతికూలముగా రాష్ట్రములో విముక్తులైన డిటెనూలవల్ల అందోళన చెలరేగునేమో యను భయముతోడ ఇట్టి మంత్రివర్గమున నుండవచ్చును. ఈ భయముతో హక్‌గారు ఉపాయముగాలోచించి తమ పక్షములో ముసల్మానుల సహాయమును చేసియుండవచ్చును, అందుపై ప్రజాపక్షము వారును శాసనసభలోని ముసల్మాను పక్షీయులును హక్‌గారి అధ్యక్షతన సమావేశమై మంత్రివర్గమును సమర్థించుటకు నిర్ణయించుకొనిరి. ముందుగా కాంగ్రెసు పక్షీయులతో వారి తీర్మానమును "వెంటనే" అను తొందర లేకుండునట్లు సవరించకోరిరి, అట్లు సవరించిన, మంత్రులకు కొంతకాలము గడువిచ్చి, అప్పటికిని తీర్మానము అచరణ జరుగనిచో తామును (ప్రజాపక్షమును ముసల్మానులును) హక్ మంత్రివర్గమును పడగొట్టుటకు సహాయపడగల మనిరి. కాని కాంగ్రెసు వా రంగీకరించలేదు.

బెంగాలు శాసనసభ ౯ ఆగష్టువాడు సమావేశమాయెను. కాంగ్రెసు తీర్మానముపై చర్చ జరిగెను. ౬౫గురు మాత్రమే అనుకూలురుండ ౧౩౯ ప్రతికూలు రగుటచే తీర్మానము ఓడెను. దానికి సంయుక్త పక్షమువారు చేసిన సవరణ (పైన నే సూచించబడినది) ప్రతిపాదించబడెను. దానికి ౧౪౧ ఓట్లు అనుకూలముగను ౬౫ ఓట్లు ప్రతికూలముగను వచ్చుటచే సవరణయే గెలిచెను. ఇట్లు మంత్రివర్గము వారీ పరాజయము తప్పించుకొనిరి.

ఈసవరణ తీర్మాన మామోదించబడిన వెంటనే ౧౭౧మంది డిటెనూలను విడుదలచేసినట్లును, డిటెనూలకు చదువుకొనుటకును ప్రాకికొనుటకును అనుకొనుటకును మున్నగు సౌకర్యములు ఏర్పాటు చేయబడినట్లు ఒక ప్రభుత్వ ప్రకటన వెలవడెను.

ప్రభుత్వమువారి సాయము

నైజాం ఆయుర్వేద వైద్యకళాశాలకు ప్రభుత్వమువారు ప్రతినెలకు రు ౨౦౦ ల సాయము తీరు (౧౩౪౬) నుండిచ్చుట కంగీకరించిరి.

శ్రీకృష్ణదేవరాయల భాషానిలయములో సభ

ఎల్లుండి బుధవారము సాయంత్రము ౬-గంటలకు శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయములో శ్రీయుత గంగుల శాయిరెడ్డిగారు "పల్లెటూరిపాటలు" అనువిషయమును గురించి ఉపన్యసించెదరు. సురవరము ప్రతాపరెడ్డిగారు అధ్యక్షతవహించెదరు.

హైదరాబాదు ౩-౧౧-౪౬

రైతులనుండి బాకీవసూలుపన్ను జాగీర్దారు అరైతుల పొలములో పండినపంటలను జప్తుచేసి వసూలు చేసికొనుట కధికారమునలదాయను విషయమై ఒకభియోగమునందు తేల్చబడినది.

బోధన్ ప్రాంతమందలి నరసింహారెడ్డియను నొకరు ఎర్రలరాల మొదలగు కరిపై జాగీరుపక్షమునుండి పన్నుక్రింద పొలములో పండినపంట బలవంతముగా తీసుకవెళ్ళినటుల మున్సిఫ్‌కోర్టులో దావాచేసెను. ఈఅభియోగము పెషన్సునుండి తీర్పుకై ఉన్నత న్యాయస్థానమునకంపబడెను.

చీఫుజస్టిసు తీవన్‌యార్జంగు బహద్దురు, నవాబు మసాయుబుజంగు బహద్దురు లనియు మతి ప్రాముఖ్యమైనందున జాగీర్దారునకు మాల్గుజారిపన్ను వసూలు చేసుకొనుటకు పంటజప్తుచేయు అధికారము గలదాలేదాయని విచారించి తీర్పు చేయుటకు ఫుల్‌బెంచ్ (జుల్సాకౌన్సిల్)వారికి బంపిరి.

ఏస్థితియందైనను జాగీర్దారుపంటనుజప్తుచేసి దకం వసూలు చేసుకొరాదని నవాబు అక్బరయార్జంగు బహద్దురు, నవాబు మసాయుబుయార్జంగు బహద్దురు, లక్ష్మారెడ్డిగారు ఫుల్‌బెంచి ద్వారా తీర్పుచేసిరి.

హుస్నాబాదులోని హల్లకల్లోలము

నిజాము ౯ ౮-౩౭

హుస్నాబాదులో యిదివరకుజరిగిన హిందూమహమ్మదీయ కల్లోలసందర్భములో ౩౦ హిందువులు మరణించిరి పోలీసు ఇప్పుడు కొందరు మహమ్మదీయుల నిర్బంధించి సెషన్సు కోర్టులో పోలీసు చాలాన్‌చేసిరి సయ్యదుదిలావరైబన్సరిసరు గారు నేరములపక్షమునుండి అభియోగము జరుపుటకు నిర్ణయింపబడినటుల తెలియుచున్నది

కానిస్టేబులు మరణము

హైదరాబాదు ౩-౧౧-౩౬

కొన్నిరోజులకుపూర్వము నగరమునందు ఫత్తిబావివద్ద సయ్యదు బాఖర్ అనువతడు తన మోటారులో పోలీసు కానిస్టేబిలు ఢీకొనగా నిస్పెక్టిబులు మరణించెను.

అభియోగము పోలీసుసిటీ క్రిమినల్‌కోర్టు (ఫౌజ్దారి ల్దా)లో పెట్ట కోర్టువారు తగినసాక్ష్యములేదని సయ్యదుజాఫరును విడుదల చేసిరి.

పోలీసు హైకోర్టులో అపీలుచేయ ప్రధాన న్యాయమూర్తులగు నవాబు జీవన్‌యార్జంగు బహద్దరు, మీర్ నిజాం అలీఖాన్ గారు విచారించి సయ్యదుబాఖర్‌కు రు ౫౦౦ ల జుర్మానా చెల్లించనిపక్షమున ౩ నెలల సామాన్యశిక్ష విధించిరి.

ప్రేమ తత్వము

ప్రేమసంగీతాలాపమునందు కామపు పంచమస్వరమును నిర్ణయించు మహాకవిపుంగవుడు గలడా?

సంగీతప్రవాహముచే దరిగానక అల్లాడింపగలిగిన ప్రకృతికవిత్వమం దేది కామము? ఏది ప్రేమ?

జీవిత సౌందర్య సృష్టికి కారణము కామము.

(బి. ఎ. శర్మ)

ఏకాంతక్రీడ

భక్తశిరోమణియగు జయదేవుని "విలాసకౌతూహల" మను "మధురకోమలకాంత పదావళి" భక్తుల కరతలామలకమై యున్నది.

"మేఘై ర్మేదుర మంబరం వనభువః
శ్యామాస్తమాలద్రుమైః
నక్తం భీరురయం త్వమేవ తదిమం
రాధే గృహం ప్రాపయ
ఇత్థం నందనిదేశ తశ్చలితయోః
ప్రత్యధ్వ కుంజద్రుమం
రాధా మాధవయో ర్జయంతి యమునా
కూలే రహః కేలయః"

అనగా "అగగనమండలము మేఘాచ్ఛాదితమై యున్నది. వనప్రాంతము తమాలవృక్షముల చే యంధకారమయమైనది. కృష్ణుడు భీతుడుగా రాత్రియందు జడియుచున్నాడు. కావున ఓ రాధా! [illegible] ఇంటికి చేర్పుము" అను నందుని ఆజ్ఞ బడసిన రాధామాధవులు మార్గమందలి కుంజమునందు [illegible] వారి యమునాప్రశాంతి యందలి ఏకాంతక్రీడ సర్వోత్కృష్టము.

ఇది "కామలీల" కామమునకు విజయ[illegible]

అనంతస్పృహ

[illegible]

మాగములనుండు వహోరాత్రములు వినుచున్నను శబ్దములింకను కర్ణపుటములకు స్పర్శములుగా, అతృప్తికరములగునే? అవు వసంతరాత్రము ఏకాంతములు విలాసక్రీడలందే వ్యతీతములైనవి. కాని [illegible]

[illegible]

విరహావేదన

[illegible]

[illegible]

ఆకారము

[illegible]

సాధకులు

[illegible]

ప్రేమరహస్యము

[illegible]

భారతదేశ వ్యాపారవివరములు

[illegible]

వీరమాతలు

[illegible]

రాజా శివరాజబహద్దరు
మహాకమే నిజామతు కోర్టుఆఫ్‌వార్డ్సు
౨౯ మహారెవరు ౧౩౪౬ ఫ.

ప్రకటన

ఇదమూలమున సర్వజనులకు తెలియపరుచుటమేమనగా యీస్టేటుకు సంబంధించినదియు లింగంపల్లి సెమఁ, షొట్లచెరువుకు సమీపమందలి రామేశ్వర బండ గ్రామమందు ౧౩౦ యెకరముల ౧౧ గుంటల ప్రదేశమగు సెక్ నంబరు ౧౪౩లో ౧౭౨ యెకరముల ౬౭ గుంటలు వ్యవసాయ యోగ్యముగా గలదు. మాల్గుజారి బందోబస్తు నిర్ణయప్రకారము రు ౨౦లు దానికి పన్నుయేర్పడియున్నది. దాని భుక్తహక్కు ౨౬ మొహారు ౧౩౪౬ ఫసలిరోజున యిజ్లాసు నజామతుకోర్టు రాజా శివరాజబహద్దరుగారి దేవుడీలో అఖరువేలము వేయబడును. అభిలాషగలవారీ అపూర్వ సమయములో లాభము సడించుటకు మంచి అవకాశముగలదు

వేలము షరతులు వేలమురోజున తెలుపబడును

మదద్గారునాజంకోర్టు

సారస్వత గుచ్ఛము

రాధికా గీతము

(యస్. కృష్ణారావు)

జిగి బిగి సొగసేటు
నీగ పూవు బాగ
సొగసు గారెడి దివ్య
సుందరా వదన

చిహి శేఖరమైన
అందాల పుట్ట
ఉషాలం దూగాడు
ఒప్పులా కుప్ప

చిత్తంపు సుధలలో
చిలికేటి విభుడ
కొత్త రేకుల నొత్తు
కూర్మిలా రేడ

చింతలన్ కుడియాని
సేవ భావమున
కాంతి సోనల లోన
శయనించు సఖుడ

జ్ఞాన తేనియ జల్లి
చవవు లా గురిసి
ఆనంద మధువు లా
బానిండి దనిపి

మధురంపు సహవాస
మధువులా గురిసి
సుధలతో విరిసేటి
ముబోధ మిచ్చి

శుద్ధమా ప్రేమయపు
సుద్దులా చెప్పి
ముద్దులా కురిసేటి
మోహనా మూర్తి.

ఎలపోట పొదరిండ్ల
నెచ్చటో దాగి,
అలతి కవ్వల జిమ్మ
హాస్యంబు దాచి.

...

నరకము లాదంద జలముల జరణమొత్తి
...
భువన మోహన మూర్తి నీకా బాలజేతు
రార జాముద్దు కృష్ణ రార నవుతేద్దు

...

కీ. శే. పర్చ సీతారామ చంద్రరావుగారు

(ఉభయభాషా ప్రవీణులగు విశ్వనాధ వేంకటేశ్వరులు)

సీ దేశసేవా దీక్ష దీపించు హృదయాన
నిత్యంబు మంటలు నిలుపుకొనియె
అల బాపుజీకి నాద్యుడౌ భక్తుడు
పూచ్యానకుఁగూడఁ బూజ్యుడయ్యె
వన యోవన డెయుయ్యె వన్య విజ్ఞానియై
రోచమాన గుణాల రూఢికెక్కె

గీ సత్యశీలుఁడు ధన్యుండు శాంతమూర్తి
పర్చ వంశాబ్ధి చంద్రుండు బాలుండు
తనయుండు సీతారామ ధన్యుడయయె
యిప్పుడే స్వర్గమిని గాంచె నాప్తులడుక

ఆమె—

కిజర్

ఆమె భూలోక సౌందర్యమంట, అయిన
నేమి సాధింప నన్ను పీడించు నిటుల!
అతి జగచ్ఛక్తి రూపం బటంచు వింటి
నాదు హృదయమ్ము పగిలించి నగునదేమి?
ఆమె యందమ్ము మెచ్చినారంట చిత్ర
కారులే, పాడి నారంట కవు లనంత
కోటి గీతాల నామెను గూర్చి నన్ను
ఇదిరా నిజమైన—ఏల నా హృదయ దళన
దారుణమ్మయి నన్ను వేదనల ద్రేల్చు?

(గ్రిహణము నుండి)

సంహారము

కల్లగరావు భేదములు
కారణ వస్తువు తొంటి రూపువర
కల్గును పర్వ భేదములు
గర్భము చిమ్ముట గాని ఒంధముల్
...

శల్య సారధ్యము

మంచర్ల సుదర్శనాచార్యులు

చ రధమటు త్రిప్పుమిప్పుడె యరాతుల
నందఱ సొవ్యఁజేతు సా
రధి! యన నవ్వి శల్యుఁడు పరాక్రమ
వంతుఁడ వీవెగా! మహా
రధికులలోన నూతి మతి! ప్రాణముల
న్విడవాఁడ గొల్చెదో!
అధిక మొనర్పుఁబోకుము సహాయుఁడు
గా హరియుండె శేశ్రైౖ

ఉ ఆపుడా భీష్ముని బట్టి చంప హరి
యుద్య త్రొక్కధముం బూని హ
స్తిపయిం దూకెను సింహముంబలె
వడిన్ భేదింప నుంకించె వం
గ పతీ! జ్ఞప్తికిఁ దెచ్చుకొమ్ము
మనలన్ ఖండింపగా లెక్కఁదే!
విపరీతంబుగఁ బెమ్ము మీరకు
రణోర్విన్ వారలం గెల్తువే!

ఉ నీ విపుడెక్కఁపెట్టినది నిక్కముగా
తెగఁగొట్టఁ జాల వా
పావనియున్న టెక్కముపఁ బల్మరు
వేసిన బాణసంచయం
బేవిధి వ్యర్థమైచనెనో యించుక
జూచితె! అక్కమేని శ
కే! విజయున్ వధింతునని ఏల
ప్రగల్భము లాడినాడటన్.

ఉ సారథిచేన్ వధించి, కడపారి
కిరీటినిఁ గూల్చునాను గా
నీ! రథికుండు చచ్చెనని నీ
విటు బాణము వేయ వ్యర్థమై
జాఱును భూమి మీదఁ ఒరుషంబున
నెట్టట పైననేమి ...
...



సంతోషం సగం బలం

పక్కచుట్ట పోయినందువల్ల లాభం

౧.

ఒక రైలు ప్రయాణీకుడు పక్కచుట్ట పోగొట్టుకొని తిరుగుతూంటాడు ప్లాటు ఫారంపై ఒక పోర్టరు దొరకే వెదుకూ అంటాడు
"యెందుకిలా పిచ్చివాళ్లా యిటు అటూ తిరుగుతున్నారండీ?"
ప్రయాణీకుడు నా పక్క చుట్టెక్కడో పోయింది
పోర్టరు మంచిదే అయింది. పక్కచుట్టుంటే కూలివానికో నాల్గు డబ్బులు ఖర్చెట్టాల్సుండు.

౨.

"రసీ"లకు అభేదము

వ్యాకరణము నేర్పే పంతులు వరె వెంకటేశం!
నీకు సూత్రాలన్నీ జ్ఞాపకం వున్నావా,
వెంకటేశం వున్నాయండీ పంతులుగారు
పంతులు కుంటా! పంతులుగారు అంగానేం
టిరా! నీమొహం ఇదేనా సూత్రాల జ్ఞాపకం
...

౩.

పంతులు గద్దం పెరిగింది క్షౌరం చేసు కొందామని కెలకేకాడు ...

౪.

ఒక పంతులు (రాముడితో) రాముడూ! నీవు నిన్న మొన్నటి మొన్న బడికెం దుకు రాలేదు?
రాముడు మా అక్కయ్య పెళ్లికి పోయినాను సార్.
పంతులు ఏవురికిచ్చార్రా మీ అక్కయ్యని?
రాముడు మొగాడికే సార్
పంతులు అందరు మొగాడికిగాక ఆడోళ్లకిస్తార్రా?
రాముడు. ఇస్తారు సార్
పంతులు (నవ్వుతూ) ఎవరినివ్వంగా చూశావు నీవు?
రాముడు మా అన్నయ్యని సార్

౫.

ఓకతూరి మావూర్లో భాగోతం అవు తూంటే ...

GOLKONDA PATRIKA

The only Leading National Bi-weekly of the whole Andhra Desa

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 12 | HYDERABAD - DECCAN Monday 16 August 1937 | Number 29

నాంకౌపట్టణము తగులబెట్టబడినది

షాంఘేపట్టణముపై మొదటిబాంబుదెబ్బ

చైనా జపానుయుద్ధము ప్రారంభమైనట్లేనా?

అగష్టు ౧౧వ తేదీ మొదలుకొని ౧౪వ తేదీవరకుగల కాలమందు చైనాజపానుల సంఘర్షణ పూర్వము కంటె ఉద్రిక్తవిషమరూపము దాల్చెను. అయితే ఇదివరకు ఎచట యుద్ధము జరుగునని తలచబడెనో ఆటీపింగు ప్రదేశమందు ఎట్టి పోరాటములు కనిపించలేదు. అగష్టు ౧౧వ తేదీనాడు నాంకౌ పట్టణము శత్రువులచే తగులబెట్టబడెను. అగష్టు ౧౪వ తేదీనాడు షాంఘేపట్టణముపై మొదటిసారి బాంబువేయబడెను. షాంఘేపట్టణమువద్ద యుద్ధపు వాతావరణము ఏర్పడినట్లున్నది.

ఈ ఆరురోజుల ప్రారంభమున మరల సంధిరాయబారములేవైన జరుగునాయని అందరు తలచిరి. చైనాఅధ్యక్షులగు మార్షల్ చియాంగ్ కయ్ షేక్ గారును, ప్రధానమంత్రియగు ...

మహాస్త్రముల ప్రయోగించగా నాంకౌ పట్టణము కాలిపోయెను. దీనికి ప్రతిక్రియగా నడ్డగింపబడియున్న చైనాసేనలు నాంకౌ సమీపమున నున్న మూడు ప్రదేశములందు పీపింగు-సూయువాన్లకై యున్న మార్గమును ఛేదించిరి.

టీన్సిను ప్రాంతమందు జపానుకక్ష్యలు ఆ ఫీసులలోనివారలు ఉత్తరచైనాలో బ్రిటిషువారికిచ్చిన ప్రాంతములోనుండు, ఫ్రెంచివారికిచ్చిన ప్రాంతములోనుండు టెలిగ్రాఫు ఏర్పాట్లను స్వాధీనము చేసికొనదలచి "కన్సులర్ బాడీకి" తెలియబరచిరి.

౧౧ అగష్టునాడు ... జపానుయుద్ధనౌకలు షాంఘేసమీపమున యాంగ్ ట్సీనది ముఖద్వారమువద్ద వూసంగ్ చేరెను. ...

ఇష్టాగోష్ఠి

ఆంగీరసుడు

పత్రికా ప్రచారము—ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు—విశాఖపట్టణం నౌకాదళస్థానము — సంచారము —

పత్రికాప్రచారము

పాశ్చాత్యదేశములలో పత్రికా ప్రచారము అత్యధికము. ఒక్కొక్క పత్రికకు లక్షలమీద చందాదారులుందురు. భారతవర్షములో పత్రికాప్రచారము చాలతక్కువ. అందుముఖ్యముగ ఆంధ్రదేశములో మరీఅన్యాయము. మనకన్న తమిళనాడు అనేకరెట్లుమేలు. తెలుగునాడులో గ్రంథ పత్రికా పాఠకుల [Reading public] సంఖ్య మిగత ప్రాంతములతో ...

... పత్రికాభివృద్ధి యగుచు ప్రజలలో జ్ఞానోదయము కలుగును

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు

ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘ సమావేశము యీనెల అగష్టు ౧ తేదీని బెజవాడ ఆంధ్రరత్న భవనములో జరిగెను. అందు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులు గారు (ఎం.డి) అధ్యక్షులుగాను వారి అనుచరులు గొట్టిపాటి బ్రహ్మయ్య చౌదరిగారు ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకోబడిరి. ...

విశాఖ పట్టణం నౌకాదళ స్థానము

...

కాంగ్రెసు కార్యకారిణీ సభ

...

మద్రాసు మంత్రివర్గ సమావేశము

మదరాసు ౧౪వ అగష్టు

నేడు గవర్నరుగారు ఊటీనుండి తిరిగివచ్చి మంత్రివర్గ సమావేశమున అధ్యక్షత వహించిరి. మంత్రులందరును సమావేశమున నుపస్థితులైరి.

మదరాసు రెండు శాసన సభల ... సమావేశమునకు కార్యక్రమము అంగీకరించబడినది. రెంటిసభల సంయుక్త సమావేశము ౩౧వ అగష్టునాడు జరుగనున్నది.

శాసనసభలో ఆదాయ వ్యయ పట్టిక

ఇది ఒకటవ సెప్టెంబరునాడు ప్రవేశపెట్టబడును. ౩-౪ తేదీలలో దానిపై సామాన్యచర్చ జరుగును. ఆయవ్యయపట్టిక ఉన్నత శాసనసభలో ఒకటవ సెప్టెంబరునాడు ప్రవేశపెట్టబడి ౬-౭-౮ తేదీలలో సామాన్యచర్చ జరుపబడును.

రాజకీయ నిర్బంధితుల విడుదల

రాష్ట్రీయ ప్రభుత్వములకు సంబంధించదు

కలకత్తా ౧౩ అగష్టు

బంగాళములోనున్న "అండమాను ఖైదీల విడుదల సంఘము" కార్యదర్శిగారగు సోమేంద్రనాథ తాగూరు గారు, ఖైదీల నిరశనదీక్షను ...

కడపటివార్తలు

౪ వేల ప్రాథమిక పాఠశాలలు

హైదరాబాదు ౧౫-౮-౩౭.

ఢిల్లీనుండి వెలువడు "రియాసత్" "స్వరాజ్య" పత్రికలలో ముఖ్య నిజాం ప్రభుత్వమువారి రాష్ట్రమునందు ౪ వేల ప్రాథమిక పాఠశాలలు తెరువబడుచున్నారని ప్రకటితమైన వార్త అసత్యమని ప్రకటన శాఖవారు తెలుపుచున్నారు

హజ్ ప్రయాణీకులకు సౌకర్యము

హైదరాబాదు ౧౫-౮-౩౭.

ఇదివరకు జిద్దానుండు ప్రయాణీకుల నుండి ప్రతి మాటకు రిటర్న్ టికట్టుపై రు ౨-౪-౦, సింగిల్ టికట్టుపై రు ౧-౨-౦లు వానకుండి దింపుటకు, ఎక్కించుటకు నావ కంపెనీ వారలు వసూలు చేయబడుచుండెను. కాని ఇండియా ప్రభుత్వమువారు ... ప్రయాణ కాలమునందు టికట్లు వసూలు చేయకుండుటకు ఏర్పాటులు గావించిరి

కొంతమంది ప్రయాణీకులు ... తమ కరుణలు ... అప్పుటనే ... ప్రకటన శాఖవారు తెలుపుచున్నారు.

Printed and Published by G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K. Balakrishna Reddy